# స్మార్ట్ ఈవీ కార్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపిక





నల్లచెరువు మండలం, రిపోర్టర్ - మాలిక్ బాషా (శుభోదయం న్యూస్):

మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థుల సాంకేతిక ప్రతిభకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది.ఆటోమోటివ్ ట్రేడ్ విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ ఈవీ కార్ మరియు చార్జింగ్ స్టేషన్ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ఓబుళపతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తచెరువు బాలుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో శుక్రవారం మండలానికి చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఈవీ కారు ప్రాజెక్టు,చార్జింగ్ స్టేషన్ ప్రాజెక్టులను జిల్లాస్థాయి అధికారులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు విద్యార్థుల సృజనాత్మక ఆలోచన సాంకేతిక నైపుణ్యం పర్యావరణహిత దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. వృత్తి విద్య శిక్షకురాలు సల్మా మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఇ.తేజస్విని జె.చిట్టి, సైలు తులసి,మహిత్,ఋషి,దీక్ష తదితర విద్యార్థులు ఆటోమోటివ్ ప్రాజెక్టును రూపొందించారని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ ఖర్చుతో పర్యావరణానికి అనుకూలంగా ఉండే స్మార్ట్ ఈవీ వాహనం మరియు దానికి అనువైన చార్జింగ్ స్టేషన్ను అభివృద్ధి చేశారన్నారు.ఇంధన వ్యయం తగ్గించడం,వాయు మరియు శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం,ఇంటి వద్ద సులభంగా చార్జింగ్ సదుపాయం కల్పించడం,భవిష్యత్తులో స్థిరమైన రవాణా వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడటం వంటివి ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య లక్ష్యాలన్నారు.విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్టను పెంచడమే కాకుండా విద్యార్థుల్లో సాంకేతిక వైవిధ్యాన్ని పెంపొందించిందని కొనియాడారు.అనంతరం పాఠశాల అధ్యాపకులు,తల్లిదండ్రులు ఈ విజయంపై విద్యార్థులను అభినందించారు.

# పదవ తరగతి తర్వాత" అనే పుస్తకం విద్యార్థినులకు అందజేత

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

సమాజంలో విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికలు, అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న, అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులను పెద్దమందడి ఎంపీడీవో పరిణిత అభినందించారు. శుక్రవారం పెద్దమందడిలో అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న 39 మంది విద్యార్థులకు 2025 గ్రూప్-1 పరీక్ష విజేత బ్బాక్, మరియు పదవ తరగతి తర్వాత ఏ కోర్సు తీసుకోవాలని బుక్కును విద్యార్థులకు యంపిడివో పరిణిత అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పరిణత మాట్లాడుతూ... విద్యార్థులందరూ ఈ పుస్తకంను సద్వినియోగం చేసుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని



సూచించారు. ఈ పుస్తకంలో ఏ కోర్సు ఎన్నుకుంటే ఎలాంటి అవకాశాలు ఉంటాయి అని, చాలా వివరంగా పొందుపరిచారని విద్యార్థులందరూ చదవడంతో పాటు తోటి విద్యార్థికి కూడా చదివి చెప్పాలి అని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఏ.సి.టి.ఓ అధికారి ప్రసన్న కుమార్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, మరియు కస్తూర్బా సిబ్బంది, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ సంస్కృత పండిత పురస్కార అవార్డు గ్రహీతకు ఘన సన్మానం





శ్రీ రంగాచార్య 21వ స్మారక పురస్కార గ్రహీత
డా: లంక వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మ

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

శ్రీమాన్ మరింగ్ అంటి శ్రీ రంగాచార్య 21వ స్మారక పురస్కార ప్రధాన సందర్భంగా శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాలలో అధ్యాపకుడిగా చేయుచున్నటువంటి డాక్టర్ లంక వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మకు ఉత్తమ సంస్కృత పండిత పురస్కార గ్రహీతగా సన్మానం చేశారు. అదేవిధంగా గత సంవత్సరం బిఏ తృతీయ సంవత్సర విద్యార్థి అయినటువంటి నగేష్ నాయుడుకి ఉత్తమ సంస్కృత విద్యార్థి ప్రోత్సాహక పురస్కారము ఇవ్వడం జరిగింది. శ్రీమాన్ శ్రీ మరింగ్ అంటి శ్రీరంగాచార్యస్ మారక సమితి అధ్యక్షులు అయినటువంటి శ్రీమాన్ విజయసారథికి వారి యొక్క కుటుంబ సభ్యులకు, బృందానికి ధన్యవాదములు తెలిపారు. మరియు శ్రీ వెంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సురేందర్, మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

# రామాయంపేటలో ఘనంగా వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమం

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వందేమాతరం గీతం రచించి 1050 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వందేమాతరం కార్యక్రమంలో భాగంగా రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి మండల బిజెపి సంయుక్త నాయకుల ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు దేశభక్తి ద్వారాను ప్రతిబింబిస్తూ వందేమాతర గీతాన్ని గంభీరంగా ఆలాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గీతం దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని యువత దాన్ని తన హృదయంలో ఉంచుకొని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్లేశం కళాశాల అధ్యాపకులు బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి,మండల శాఖ అధ్యక్షుడు నవీన్ గౌడ్, జిల్లా కార్యదర్శి చిమ్మన మైన శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యకుడు శంకర్ గౌడ్ ఓబిసి మోర్చా అధ్యక్షుడు యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్,కొడపర్తి నరేందర్ చారి,ఏబీవీపీ నాయకులు ప్రశాంత్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.




## పలు పాఠశాలలను సందర్శించిన కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మండల పరిధిలోని వెంకటాపురం ఇర్కి చేడ్ తాండా పాఠశాలలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సందర్శించారు తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్నారో తరగతి గదిలో కూర్చొని పరిశీలన చేశారు అదేవిధంగా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు నాణ్యత కలిగిన భోజనం వడ్డించాలి అని ఉపాధ్యాయులకు వంట ఏజెన్సీ వాళ్లకు పాల సూచనలు చేశారు అదేవిధంగా విద్యార్థి విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు అదేవిధంగా కొండాపురం జడ్పీ.హెచ్.ఎస్ హైస్కూల్ గద్వాల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తో కలిసి పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు ప్రియాంక విద్యార్థులకు మోటివేషన్ కార్యకర్తలు నిర్వహిస్తూ రాబోయే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుంచే ఒక టైం టేబుల్ మాదిరిగా సెట్ చేసుకొని చదవాలి అని అన్నారు ఇప్పటినుంచి కష్టపడి చదివితే విజయం సాధించగలుగుతారని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులు సి ఆర్ పి లు పాల్గొన్నారు......!!

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న మైనపల్లి హనుమంతరావు

మెదక్ జిల్లా ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



నియోజకవర్గంలోని ఎర్రగడ్డ, హైమావతి నగర్, శాస్త్రి నగర్, అమీర్ పేట్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షల దిశగా ముందుకు సాగుతోంది, అని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు నిజమైన అభివృద్ధిని కోరుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్న ఈ సమయంలో నవీన్ యాదవ్ గారు గెలవడం అత్యంత అవసరం. ఆయన విజయం అంటే ప్రజల విజయం, అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ప్రేమ్ కుమార్,జితేందర్,సంగీత శ్రీనివాస్ యాదవ్.భాస్కర్ రెడ్డి, దూలపల్లి నరేందర్ రాజు పటేల్,కపిల్,కుమార్ గౌడ్, వెంకటేష్ రెడ్డి,మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

మెదక్ జిల్లా ప్రతినిధి - బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి కృషి ఫలితంగా శివంపేట్ మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కర్ణం ప్రవీణ్ ముదిరాజ్ గారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడింది.ఈ రోజు భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన శివంపేట్ మండల చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు ఈ కార్యక్రమంలో గుణాల రాములు గౌడ్, ఉప్పరి సంతోష్ కుమార్ ముదిరాజ్, కర్ణం రామకృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ అంతిమయాత్ర అతి కష్టం వరద నీటిలో శవయాత్ర తప్పనిసరి

**కరీంనగర్ :** జమ్మికుంట మండలం వావిలాలలో అంత్యక్రియలు అతి కష్టంగా మారాయి. దారిలేక పట్టించుకునే వారు కానరక నడుంమంటి వరద నీటిలో శవయాత్ర నిర్వహించే దుస్థితి ఏర్పడింది. వావిలాలకు చెందిన పుర్మ సంపత్ అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించడం సాహసమే అయింది. వావిలాలలోని శ్మశానవాటికకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శవయాత్ర వెళ్లే మార్గం మధ్యలో చెరువు మత్తడి పారుతుండటంతో మృతదేహాన్ని మోసేవారితో పాటు కుటుంబీకులు, బంధువులు నానాతంటాలు పడ్డారు. నీటి ఉధృతికి ఎక్కడ కొట్టుకుపోతామో నన్న భయంతో ప్రాణాలలు అరచేత పెట్టుకుని మత్తడి దాటారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం కలకలం సృష్టిస్తుంది. మత్తడి వద్ద వంతెన నిర్మించాలని విన్నవిస్తున్నా పట్టించుకునే వారే లేకపోవటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని స్థానికుల ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్మశానవాటికలో అసౌకర్యాలతో పలు మృతదేహాలను చెరువు కట్ట సమీపం లోనే దహనం చేయాల్సి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు సరైన దారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

